RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 127 బుధవారం, మార్చి 05 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## బీజేపీని నమ్మితే అమ్ముడు ఖాయం

- ఆదిలాబాద్‌లోని సీసీసీని అమ్మేందుకు సిద్ధపడటం దుర్మార్గం
- నమ్మి ఓట్టేసినందుకు ఇదేనా మీరిచ్చే బహుమతి
- కార్మికుల ఆవేదన, ఆర్థనాదాలు వినిపించడం లేదా : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,మార్చి4:** బీజేపీని నమ్ముకుంటే చివరకు నడీరోడ్డుపై అమ్మేస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధ మవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీసీఐని పునఃప్రారంభిస్తామని మాటిచ్చి, ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా అంటూ నిలదీశారు. సీసీఐపైనే కోటి ఆశలు పెట్టుకుని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? వారి ఆర్థనాదాలు వినిపించడం లేదా మండిపడ్డారు. ఎంతో విలువైన యంత్ర పరిక రాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్కకట్టి ఆన్‌లైన్‌లో టెండర్లు పిలవడం, సీసీఐ సంస్థ గొంతు కోయడమేనన్నారు. నిర్మాణ రంగంలో సిమెంటుకున్న డిమాండ్ దృష్ట్యా సీసీఐని ప్రారంభించి కార్మికులను కాపాడాలని బీఆర్ఎస్ పదుల సార్లు కేంద్రమంత్రులకు మొరపెట్టుకున్నా కనికరించకపోవడం ఆదిలాబాద్‌కు వెన్నుపోటు పొడవడమేనని చెప్పారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల్లో టౌన్ షిప్, 48 మిలియన్ లైమ్ స్టోన్ నిల్వలతో సకల వనరులున్న సంస్థను అంగడి సరుకుగా మార్చేసిన కేంద్రానికి ఉద్యో

వివరాలు 2లో



## రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు

- సీఎం సన్నిహితుడు వేంనరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ చేయటానికి ప్రయత్నాలు

**హైదరాబాద్,మార్చి4:** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకోబోతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ చేయడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ ఎన్నిక వెనుక ఉన్న కథను చూస్తే, ఇది కేవలం ఒక ఎమ్మెల్సీ పదవి కోసం జరిగే పోటీ కాదనిపిస్తుంది. కొన్ని దశాబ్దాల క్రితం ప్రారంభమైన స్నేహం, అరెస్టులు, రివెంజ్ ల సమాహారంగా

వివరాలు 2లో

## ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు

- బలవంతంగా మందులు అంటగడుతున్న ఆస్పత్రులు
- రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సుప్రీం ఆగ్రహం



**/న్యూఢిల్లీ, 04:** అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రోత్సా హాకంగా మారిందని విమర్శించింది. ప్రైవేట్ ఆసుపత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో మందులు కొనుగోలు చేయిస్తున్నాయంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తమ పార్మసీల నుంచి మందులు కొనుగోలు చేయాలంటూ.. రోగులను బలవంతం చేయ కుండా ప్రైవేట్ ఆసుపత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

వివరాలు 2లో



## రెండో రోజు ఢిల్లీలో సీఎం రేవంత్

**న్యూఢిల్లీ, మార్చి 4:** ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.కాగా.. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో

వివరాలు 2లో

## పులి పిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని

- పాలుపట్టి వాటితో ప్రేమ ప్రకటించిన మోడీ
- వంతారాలో పర్యటించి వివరాలు తెలుసుకున్న ప్రధాని



**జామ్‌నగర్,మార్చ్ 04:** పులి పిల్లల తో ప్రధాని మోడీ సరదాగా గడిపారు. వాటికి పాలు పట్టి తన ప్రేమను చాటారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరాఫీలకు ఆహారం అందించారు. ఇందుకు సంబం ధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించారు. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి

వివరాలు 2లో



## సెమీస్‌లో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం

ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఫైనల్‌కు చేరుకుంది. మంగళవారం ఆస్ట్రేలియాతో జరిగిన ఉత్కంఠభరిత సెమీఫైనల్లో భారత్ నాలుగు వికెట్ల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. బుధవారం సౌతాఫ్రికా న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగే సెమీ ఫైనల్ విజేతతో భారత్ ఫైనల్లో తలపడుతుంది. తుది పోరు ఆదివారం జరుగుతుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది. తర్వాత లక్షఛేదనకు దిగిన టీమిండియా 48.1 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఈ క్రమంలో 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఓటమికి టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. మహ్మద్ షమి, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్‌లు భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు. **ఆదుకున్న కోహ్లి, శ్రేయస్..** ఊరిస్తున్న లక్ష్యంతో బ్యాటింగ్

వివరాలు 2లో




## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

- నోటీసులు జారీ చేసిన సుప్రీం ధర్మాసనం
- విచారణ 25కు వాయిదా

**న్యూఢిల్లీ,మార్చి4:** బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. గత విచారణ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోడానికి ఎంత సమయం తీసుకుంటారో స్పీకర్‌తో సంప్రదించి వివరాలు అందించాలని

వివరాలు 2లో

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన బోర్డు
- మొత్తం 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- సిసి కెమరాలతో కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ
- నిముషం నిబంధన ఎత్తివేత..5 నిముషాల వరకు అనుమతి



**/హైదరాబాద్,మార్చి4:** తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరా సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా

వివరాలు 2లో

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ఫలితాలు.....

- అయిదవ రౌండ్ వరకు ఫలితాలు...
- అంజిరెడ్డి (బీజేపీ) - 38,553
- నరేందర్ రెడ్డి (INC) - 31,411
- ప్రసన్న హరికృష్ణ (BSP) - 26,300
- అయిదవ రౌండ్ పూర్తి అయ్యే వరకు 7,142

-ఓట్ల ముందంజలో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి....



# ప్రమాదకరంగా స్పీడ్ బ్రేకర్లు

**స్పీడ్ బ్రేకర్ల రంగు రోడ్డు రంగులో కలిసిపోవడంతో వాహన చోదకులకు, పాదాచారులకు ప్రమాదాలు తలెత్తుతున్నాయని, నేరేడుచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులుకొణతం నాగిరెడ్డి**





**మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:** నేరేడుచర్ల పట్టణ బిజెపి కార్యాలయంలో కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ఏర్పాటు చేసినటువంటి స్పీడ్ బ్రేకర్ల రంగు రోడ్డు రంగులో కలిసిపోవడంతో వాహన చోదకులకు, పాదాచారులకు ప్రమాదాలు తలెత్తుతున్నాయని, ఆ మార్గంలో ప్రయాణించే కొత్త వారికే కాకుండా పాతవారు సైతం స్పీడ్ బ్రేకర్స్ అసలు గుర్తించటానికి వీలు లేకపోవటంతో పలువురు వాహనంపై నుంచి కింద పడడం జరుగుతున్నదని, మరీ రాత్రి సమయంలో అయితే చాలా ప్రమాదకరమని తెలియజేస్తూ సంబంధిత అధికారులు వెంటనే స్పీడ్ బ్రేకర్లకి చీకట్లో సైతం గుర్తించదగ రంగులు వేసి ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడాల్సిందిగా తెలియజేస్తున్నామన్నారుఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, ఉరిమళ్ళ రామమూర్తి, , స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, కోశాధికారి రాచకొండ శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు, మెట్టు శ్రీనివాసరెడ్డి, గంథం శావయ్య, బూత్ అధ్యక్షులు కాంపెల్లి నారాయణరెడ్డి, సమ్మెట నాగరాజు, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, వెన్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# గవర్నర్ కు స్వాగతం పలికిన కలెక్టర్ పోలీస్ కమిషనర్

**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసిన పోలీస్ కమిషనర్ అనురాధ**





**మనప్రజాప్రతినిధి//కొమురవెల్లి:**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావు కొమురవెల్లి మల్లికార్జున స్వామి, కొండపోచమ్మ తల్లి దర్శనానికి వచ్చిన సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్, కొము రవెల్లి టెంపుల్ గెస్ట్ హౌస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు తదనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన గవర్నర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఆర్ఎస్ఐ రోహిత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ





**మనప్రజాప్రతినిధి//కొమురవెల్లి:**మొక్కులు చెల్లించుకోవడానికి కుటుంబ సమేతంగా వచ్చిన గవర్నర్ దత్తాత్రేయ, ఎంపీ రఘునందన్ రావుసిద్దిపేట జిల్లా కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ కుటుంబ సమేతంగా వచ్చారు ఆయనతోపాటు మెదక్ ఎంపీ రఘునందన్ రావు వచ్చారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి, సిపి అనురాధ,ఆలయ ఈవో, రామాంజనేయులు,వారికి పుష్ప గుచ్చాలు అందజేశారు తదనంతరం గవర్నర్ పోలీస్ వందనాన్ని స్వీకరించారు దాని తర్వాత ఆలయ అధికారులు,పూజారులు పూర్ణకుంభంతో గవర్నర్ని ఆలయంలోకి ఆహ్వానించారు ఆలయంలో పూజారుల ఆశీర్వాద వచనాలతో పూజా కార్యక్రమాల అనంతరం పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతాం

**యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలి... ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను యువతకు పిలుపునిచ్చారు.**



**నేరేడుచర్ల : (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని, యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజుశ్రీను అన్నారు మంగళవారం నాడు నేరేడుచర్ల ఏఐవైఎఫ్ పట్టణ సమావేశంలో అయన మాట్లాడుతూ నేటి యువత రాజకీయాలకు రావాలని, నేడు ప్రజాప్రతినిధులుగా యువ రక్తం అవసరం ఉందని,ప్రస్తుతం దేశంలో కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో విభజన రాజకీయాలకు తెరలేపుతున్నారని ఈ తరుణంలో యువత కులాలు మతాలకు అతీతంగా ఐక్యమత్యం గా ఉండాలన్నారు.చెడు రాజకీయాలను,ధన రాజకీయాలను భూస్థాపితం చేస్తూ సమసమాజ స్థాపన కోసం కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందన్నారు.ఏడాదిలో 55,143 ఉద్యోగాలను మాత్రమే రేవంత్ ప్రభుత్వం భర్తీ చేసిందని, రాష్ట్రం లో 1,91,126 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 1.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ 40 వేల ఉద్యోగాల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్లు విడుదల య్యాయన్నారు. అటు కేంద్రంలో బీజేపీరాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టు కోలేదన్నారు.హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వశాఖల్లో ఖాళీ పోస్టులున్నా నియామకాలను మాత్రం చేపటకుండా నిర్లక్ష్యం వహిస్తున్నా యన్నారు.పాలకులు అనుసరిస్తున్న తీరుపై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. ఈ సమావేశం లో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పెరిక భరత్, ధూపాటి అనిల్, వినయ్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం దందాకు చెక్ పడేనా?

**మూడు రేషన్ బియ్యం బస్తాలు ఆర్ నోట్ల కట్టల మాదిరిగా కాసుల రేషన్ బియ్యం దందాను కొనసాగిస్తున్న దళారులు పట్టుబడితే మామూలు కేసులు లేదంటే కాసుల వర్షం**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చి 4:** ఉమ్మడి వెల్దుర్తి మండలం లో జోరుగా నడుస్తున్న రేషన్ బియ్యం అక్రమ దందా, నెలలో మొదటి రెండు వారాలను ఇచ్చే రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లు లబ్ధిదారులను మచ్చిక చేసుకుని వారి నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని మండలంలోని బడా వ్యాపారులకు అధిక ధరలకు విక్రయిస్తూ వాళ్ల వ్యాపారాన్ని మూడు రేషన్ బస్తాలు ఆరు నోట్ల కట్టలుగా మాదిరిగా కాసుల రేషన్ బియ్యం దంధాలు కొనసాగిస్తున్నారు. అలాగే వీరు కొన్న రేషన్ బియ్యం కిలో 10 లేదా 12 రూపాయల లాగా కొనుగోలు చేసి మండలంలోని కొన్ని రైస్ మిల్లకు కిలో రూపాయలు 18 లేదా 20కి విక్రయిస్తున్నారు. అట్టి రైస్ మిల్ యజమానులు వాటి రీసైకిలింగ్ చేసి కిలో రూపాయలు 25 నుంచి 30 రూపాయలకు విక్రయిస్తు దళారులు రేషన్ దందలు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు.మండలంలో అక్రమ రేషన్ దందన్ కొనసాగి స్తున్న దళారులను అధికారులు పట్టుకుంటున్నారు కానీ,అవి ఎక్కడి నుండి తెస్తున్నారు అన్న మూలాలకు మాత్రం అధికారులు వెళ్ళడం లేదు అన్న ఆరోపణలు ఉన్నాయి.పట్ట పగలే రేషన్ బియ్యాన్ని దళారులు కొనుగోలు చేస్తున్న అధికారులు చూస్తూ ఎందుకు మౌనంగా ఉంటున్నారే తప్ప ఎలాంటి చర్యలు చేపడ తాలేరని విమర్శలు కూడా మండలంలో జోరుగా ఉన్నాయి.అంతే కాకుండా రేషన్ బియ్యం వలన కలిగే ఉపయోగాలను అధికారులు ప్రజల్లోకి తీసుక వెళ్లడంలో విఫలమయ్యారని విమర్శలు ఉన్నాయి.

# పేరుకే బీసీ ప్రధాని బీసీ కుల గణన పై మాత్రం చిత్తశుద్ధి లేదు

**బీసీ నేత ధనుంజయ నాయుడు సూటి ప్రశ్న**



**పాలక వీడు :(మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి చిత్తశుద్ధి నిరూపించు కావాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మంగళవారం నాడు అయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి మండల కార్యదర్శి బుర్రి చంద్రయ్య, కొమ్రరాజు వెంకట్, మరియు అమరారపు పున్నయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూహిందువులకు బ్రాండ్ అంబాసిడర్ గా చెప్పుకుంటున్న బిజెపి పార్టీ, బీసీ ప్రధానమంత్రిని అని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ నిజంగానే హిందువులపై, వారి అభివృద్ధి పై ప్రేమ, నిజాయితీ ఉంటే హిందువులలో మెజారిటీగా ఉన్న బీసీల కుల గణన చేపట్టాలని ఆ సర్వేలో తేలిన దామాషా ప్రకారం చట్టసభలలో విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో బీసీల వాటాను బీసీలకు ఇవ్వడానికి ఈ డబ్ల్యు ఎస్ మాదిరిగా పార్లమెంట్లో బిల్లు తేవాలని ఆయన కోరారు.విద్య,వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్న ప్రభుత్వ రంగాల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని, అందుకోసం బీసీలు అందరూ కేంద్ర ప్రభుత్వంపై ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించాలని ప్రైవేట్ రంగాలలో కూడా కులగణన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వంలో వెంటనే బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అందుకొరకు తెలంగాణ వ్యాప్తంగా బీసీ జేఏసీలను ఏర్పాటు చేసి రాజకీయాలకు అతీతంగాఅందరం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు

# ఘనంగామహెూత్సవం....




**మనప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం:**తిరుపతి జిల్లా రేణిగుంట మండలం తారకరామ నగర్ లో శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామికి ఉదయం ప్రత్యేక అభిషేకాలు పూల అలంకరణలతో ఆంజనేయస్వామి గ్రామ ప్రజలు సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆంజనేయస్వామి కి భక్తులు చాలామంది విచ్చేశారు. అంగరంగ వైభవంగా శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామి ఏడవ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీ అభ హస్తఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

# ప్రభాకర్ ప్రధమ వర్ధంతి వేడుకలు యాదవ్...



**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు:**ఏర్పేడులోఘనంగా నిర్వహించిన సర్పంచ్ గుణ యాదవ్ ఆముందూరు పంచాయితీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కన్నవరం ప్రభాకర్ ప్రధమ వర్ధంతి సందర్భంగా సర్పంచ్ గుణ యాదవ్ రాచేటి సుబ్రహ్మణ్యంలిఆధ్వర్యంలో ప్రభాకర్ ప్రధమ వర్ధంతి సందర్భంగా 300 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు యువత గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# అన్న తమ్ముళ్ళ దాడిలో అన్న మృతి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 4:**కుటుంబ కలహాల్లో అన్నపై తమ్ముడు దాడి చేయడంతో అన్న మృతి చెందిన సంఘటన మాసాపేట మండల కేంద్రంలో జరిగింది స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దుంపల రాజు,అతని తమ్ముడు చందు కుటుంబ కలహాల నేపథ్యంలో సోమవారం రాత్రి గొడవ పడ్డారు,ఈ గొడవలో తమ్ముడు చందు, అన్న రాజు పై దాడి చేయడంతో రాజు అక్కడికి అక్కడే మృతి చెందారు , స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**వనపర్తి ప్రతినిధి,4 మన ప్రజా ప్రతినిధి పెద్దమందడి:**పెద్దమందడి మండల కేంద్రములోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల – పెద్దమందడిలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి వారికి కేటాయించిన తరగతిలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన అందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు రాబోవు పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పై స్థాయికి వెళ్లాలని వారు కోరారు.ఓక రోజు కలెక్టర్ గా శ్రీలత,జిల్లా విద్యాధికారి నందిని, జిల్లా ఉపవిద్యాధికారి శ్రీదేవి, మండల విద్యాధికారిని మాధురి,ఆర్ .జె.డి సిద్ర, ఫిజికల్ డైరెక్టర్ ప్రవళిక స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా ఒకరోజు వారి వారి హెూదాలో బాధ్యతలు చేపట్టారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న ఉపాధ్యాయులు శాంతన్న,ఫిజికల్ డైరెక్టర్ మన్నెం మరియు ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

# నల్లంపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా దుర్గాభవాని మాత బోనాలు



**మన ప్రజాప్రతినిధి తెలుగు దీన పత్రిక మార్చ్ 04 :** సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలం నల్లంపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరఆషాడమాసం పురస్కరించుకొని దుర్గా భవాని మాత బోనాలు గ్రామస్తులు అందరూ కలిసిమెలిసి కుల మతాలకు అతీతంగా ఆడపడుచులు నెత్తిపై బోనం ఎత్తుకొని శివశక్తుల పూనకాలతో పోతురాజుల విన్యాసాలతో డోలుచప్పులతో గ్రామంలోని పుర వీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా అమ్మవారి గుడి వద్దకు బోనాలు సమర్పించడం జరిగింది ఆ తర్వాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి గ్రామంలోని పాడిపంటలు బాగా పండి పిల్ల పాపల తో సుఖసంతోషాలతో గ్రామ ప్రజలు ఆయురారో గ్యాలతో అందరూ అన్నదమ్ముల వల్లే కలిసిమెలిసి ఉండాలని ఆ యొక్క దుర్గమ్మ తల్లిని గ్రామ ప్రజలందరూ వేడుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పట్లోలా సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డిసియం యస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, సొసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పాటిల్, మాజీ ఉపసర్పంచ్ అంజయ్య,గుండప్ప పాటిల్ ,గ్రామ ప్రజలు మరియు పెద్దలు యువ కులు,సోదర సోదరీమణులు భారీగా పాల్గొని ఘనంగా బోనాలపండుగ నిర్వహించడం జరిగింది.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కలిసిన చేగుంట నాయకులు



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 04:** హైదరాబాద్ లో మినిస్టర్ కోటర్స్ లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా ని మర్యాదపూర్వకంగా కలిసిన చేగుంట కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల గోపాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు జూకంటి రాజాగౌడ్.బుడ్డ భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల కు

## డయాబెటిస్ సర్వీస్ కిట్టు పంపిణీ



**నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** డిస్ట్రిక్ట్ జి ఎల్ టి కోఆర్డినేటర్ పిఎంజెఎఫ్ లయన్ సతీష్ కుమార్ కోడె నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామికు డయాబెటిస్ కిట్టును అందించినారు అనంతరం వారు మాట్లాడుతూడయాబెటిస్ సర్వీస్ ప్రాజెక్టు కొరకు శాశ్వత పద్ధతిలో డయాబెటిస్ డయాగ్నోసిస్ సర్వీస్ సులభతరంగా చేయుట కొరకు డయాబెటిస్ టెస్టింగ్ సర్వీస్ సెట్లు టెస్టింగ్ మిషన్ ఒకటి పోల్లబుల్ టేబుల్ ఒకటి పోల్లబుల్ చైర్స్ రెండు నీడ కొరకు కెనోపి అనగా పెద్ద గొడుగు ఒకటి అందించడం జరిగింది. డయాబెటిస్ శిబిరాల నిర్వహించి డయాబెటిస్ రోగులను గుర్తించి మున్సిపాలిటీలో సేవలను అందించడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ బట్టు మధు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ జిల్లా క్లబ్ మెంబర్స్ మొదలగు వారు పాల్గొన్నారు.

## కారు చీకటిలో వెలుగును అందిస్తున్న మీ సేవలు బలా భేష్!

### విద్యుత్ లైన్ మెన్ ల ఆవిర్భావ దినోత్సవం!
### సత్కరించిన అసిస్టెంట్ ఇంజినీర్ గొడ్డటి అంకారావు!
### సేవలకు లభించిన గుర్తింపు!



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 04 :** వేంసూరు,మార్చి,04, మన ప్రజాప్రతినిధి న్యూస్:– కారు చీకటిలో పల్లె,పట్టణ,నగర వాసులకు వెలుగు నందిస్తున్న విద్యుత్ లైన్ మెన్ ల సేవలు అభినందనీయమని,బలా బేష్ ప్రజా సేవకులార అని వేంసూరు సెక్షన్ విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ గొడ్డటి అంకారావు అన్నారు.మంగళవారం విద్యుత్ లైన్ మెన్ ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల సెక్షన్ కార్యాలయ ప్రాంగణంలో లైన్ మెన్ లకు,లైన్ ఇన్స్పెక్టర్ లకు,సిబ్బందికు గొడ్డటి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు మిఠాయిలు పంపిణీ చేశారు.ముందుగా విద్యుత్ ధర్మాలను పాటిస్తూ సేవా రంగంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని,అవినీతికి పాల్పడకుండా నిస్వార్ధంగా, ధర్మబద్ధంగా విధులు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో:– సబ్ ఇంజినీర్ సాగరిక,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ముత్తురెడ్డి రమణారెడ్డి,లైన్ ఇన్స్పెక్టర్ గంధం వెంకటేశ్వరరావు,లైన్ మెన్ తాళ్లూరి వెంకటేశ్వరరావు,అసిస్టెంట్ లైన్ మెన్ రాజేష్,లక్ష్మణ్, అన్ మాన్ రమేష్ లు పాల్గొన్నారు.

## ఆరోగ్యం బాగాలేక వ్యక్తి ఆత్మహత్య



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:** సేలంపు గ్రామానికి చెందిన చిలుముల రమేష్ వయసు 38 సంవత్సరాలు గత కొద్దిరోజుల నుండి ఆరోగ్యం బాగా లేకపోవడంతో తన భార్య పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్ళినది మృతుడు సిద్దిపేట నందు ప్లంబర్ పనిచేస్తూ వివిధ ఆస్పత్రిలో చూపించిన తనకు ఆరోగ్యం మెరుగు పడలేదు నిన్నటి రోజు తన తల్లితో కలిసి భోజనం చేసి పడుకున్నాడు. మధ్యరాత్రి తల్లి లేచి చూసే సరికి తన కొడుకు కనిపించకపోయేసరికి ఆరు బయట వెతుకుచుండగా రేకుల షెడ్డు కు తాడుతో ఉరివేసుకొని వేలాడుచుండగా తన ఇద్దరు కొడుకులతో కలిసి కిందికి దించి చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడ డాక్టర్ చూసి అప్పటికే చనిపోయినాడని తెలిపినారు. మృతుని తల్లి భూలక్ష్మి ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది



**మనప్రజా ప్రతినిధి. కాళహస్తి మండలం తిరుపతి జిల్లా :** డీసీసీ బాలగురవం బాబు శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం ఊరందురు గ్రామం నందు రైతులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంట పొలాల వద్ద వారితో ప్రస్తుతం ఉన్నటువంటి రేట్ల గురించి అడగగా వారు గత సంవత్సరం కంటే నేడు అత్యంత దారుణంగా రేట్లు పడిపోయాయని పైరు కోత కోసిన తర్వాత రైస్ మిల్లులు వెనక కాళ్లు అరిగేలా తిరగవలసి వస్తుందని గత సంవత్సరం గరిష్టంగా 2500 వరకు ధర పలికితే నేడు కనీసం 1600 రూపాయలు కూడా ధర పలకడం లేదని పైగా ఈ సంవత్సరం అకాల వర్షాల కారణంగా పెట్టుబడి ఎక్కువ కావడం దిగుబడి అత్యంత గణనీయంగా పడిపోవడం జరిగిందని నేడు ఉన్నటువంటి ధాన్యం రేట్లు ప్రతి రైతు యొక్క ఆర్థిక స్థితిగతులు దీనస్థితికి దిగజారిపోయేలా ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు బాలగురవం బాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీ లలో భాగంగా రైతులకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం ఏడాదికి అందిస్తాం అని చెప్పిన పథకాన్ని వెనువెంట నే అమలు చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతుల కు గిట్టుబాటు ధర కల్పించాలని తెలియజేశారు. తలపా దామోద రం రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయినటువంటి రైతన్న నేడు గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాడని ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు ఆదుకో వాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాది. కారి వేలు, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే టి.మేఘా రెడ్డి



**వనపర్తి జిల్లా 4. మన ప్రజా ప్రతినిధి:** ఫిబ్రవరి 26వ తేదీ శివరాత్రి రోజున కల్వకుర్తి మండలం జయప్రకాష్ నగర్, తాండ ఎస్సీ గురుకులంలో ఇంటర్మీడియట్ 2వ సంవత్సరంలో విద్యనుపేసించే గోపాల్ పేట్ మండలం, మున్ననూరు గ్రామని కి చెందిన ఓమేష్ కోనేరులో మునిగి చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, మంగళవారం మున్ననూరు గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.విద్యార్థి తల్లిదండ్రులైన రాములు,లక్ష్మిలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నలుగురు సంతానంలో మూడోవాడైన ఓమేష్ చదువులో మంచి ఉషారుగా ఉండేవాడని, శివరాత్రి రోజున వెల్దండ మండలంలోని ప్రసిద్ధ ఆలయమైన అంబా రామలింగేశ్వరస్వామి జాతర ఉత్సవాలకు వెళ్లి కోనేరులో స్నానం చేస్తూ మునిగి మృతి చెందాడని తల్లిదండ్రులు వివరించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ పరామర్శలో గోపాల్ పేట్ కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ సత్యశీల రెడ్డి, గ్రామ నాయకులు సత్యం, ధిరమల్లు. రాజు, రాములు, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గైని సాయిలు జన్మదిన వేడుక

### పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు
### జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ సోదరులు
### జితేంద్రనాథ్ షేట్కార్, యువనేత సాగర్ షేట్కార్





**నారాయణఖేడ్ /మార్చ్/04/ మన ప్రజా ప్రతినిధి :** నారాయణఖేడ్ మున్సిపల్ లోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో జితేంద్రనాథ్ షేట్కార్, యువనేత సాగర్ షేట్కార్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గైని సాయిలు కేక్ కాట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ,నారాయణఖేడ్ నియోజికావార్గ్ బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్ ,నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్,నారాయణ రెడ్డి,pacs డైరెక్టర్ బస్వరాజ్,రహిమ్, పండరి, జ్ఞాన్ రెడ్డి, భూపాల్,బుసి రెడ్డి, కృష్ణా, సురేష్ తదితరులు కలరు

## జిల్లాలో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా :** విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాయాలి. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శుభాకాంక్షలు.సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.ఈ నెల 05 వ తేది నుండి 25 వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్,మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు,మూసి వేయాలని అన్నారు.పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి,పరీక్షా సమయానికి ముందస్తుగా ఇంటి నుండి బయలుదేరాలి,కంగారుగా వెళ్ళవద్దు,రోడ్డు పై ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తరలించే వాహనాలు మంచి కండీషన్లో ఉంచుకోవాలి అన్నారు.పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందు తనిఖీలు నిర్వహించే సిబ్బందికి సహకరించగలరని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తమ వెంట తెచ్చుకోవద్దు అని తెలిపినారు విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలి అవకతవకలకు పాల్పడవదద్దు అని కోరారు ప్రతి ఒక్కరూ బాగా రాయాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మిర్చి కొనుగోళ్ల లో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు...

### ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### మార్కెట్ లో జరుగుతున్న కొనుగోళ్ల జాప్యం పై ఆగ్రహం
### మిర్చిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని అధికారులకు అదేశాలు





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :** ఖమ్మం మిర్చి యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం నాణ్యమైన మిర్చికి ధర తగ్గించి, మిర్చి కొనుగోలు విషయమై రైతులను ట్రేడర్లు మోసం చేస్తే ఏమాత్రం ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హెచ్చరించారు నాణ్యత మేరకు మిర్చికి ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మిర్చి మార్కెట్ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మిర్చి యార్డును కళియతిరిగి కొనుగోళ్ళను పరిశీలించారు.గిట్టుబాటు ధరకే మిర్చి కొనుగోలు చేయాలని వ్యాపారులకు కలెక్టర్ సూచించారు.తేమశాతం కోసం మిరప కాయలు పట్టుకుని నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, సరుకు బాగానే ఉన్నా తక్కువ ధర చెల్లిస్తున్నందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతను వ్యాపారులు ఎలా నిర్ధారిస్తారని అధికారులను ప్రశ్నించారు. మార్కెట్?కు వచ్చిన కలెక్టర్ తో మిర్చి రైతులు, మిర్చి ధరలు గణనీయంగా తగ్గిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. జెండా పాటకు వేలం వ్యత్యాసంతో వ్యాపారులు మిర్చి కొనుగోళ్లు చేస్తున్నారు. దీంతో చాలా నష్టాలు వస్తున్నాయని రైతులు తెలిపారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిర్చి కొనుగోళ్లలో జాప్యం చేయకూడదని, అన్నదాతలకు వెంటనే చెల్లింపులు చేయాలని వ్యాపారులకు అన్నారు.మిర్చి పంట కొనుగోళ్లు సాగుతున్న తీరుపై, జెండా పాటకు, రైతుకు దక్కే ధరకు పొంతన లేదని ,రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదంటూ అధికారులను హెచ్చరించారు. నాణ్యత పేరుతో రైతులను ఖరీదుదారులు నష్ట పరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వారి లైసెన్స్లను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు.ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని ధైర్యపరిచారు.రైతులకు ఇబ్బంది కలిగించే చర్యలు ఏవరు చేసిన ఉపేక్షించబోమని అన్నారు. అన్నదాతలకు న్యాయం జరిగేలా అధికారులు వారికి అండగా ఉండాలని ఆదేశించారు.ఖమ్మం మార్కెట్ లో రైతులకు గిట్టుబాటు ధర అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు.వ్యాపార లావాదేవీలను, సరుకు నాణ్యతను మార్కెట్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఇతర శాఖలను సమన్వయం చేసుకుని, రైతుకు సరైన ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, అధికారులు,ఉన్నారు.

## వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న రౌడీషిటర్ నవీన్, మరోవ్యక్తి అరెస్ట్

### ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :** గత కాలంగా నగరంలో పలు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రంతులకు గురిచేస్తున్న రౌడీ షీటర్ ముద్దంగుల నవీన్ (29) తో పాటు పాత నేరస్తుడు మంజుల విజయ్ కుమార్ (27) లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.విజబుల్ పోలీసింగ్ లో భాగంగా సోమవారం బిఆర్ఎస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్ఎస్పీ కాలనీలో ఎస్సై రామారావు ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా ద్వారక నగర్ ప్రాంతానికి చెందిన పాత నిందుతులు ముద్దంగుల నవీన్, మంజుల విజయ్ కుమార్ గా గుర్తించి అరెస్ట్ చేసినట్లు వివరాలు తెలిపారు.గత నెల 9 న ఎన్ఎస్పీ కాలనీలో స్కూటీపై వెళుతున్న వ్యక్తి అపి బెదిరించి బ్యాగ్ లో వున్న 30,000/- రూపాయలు లాక్కొని పారిపోయారని, అదేవిధంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవిరాజునగర్ లో గత నెల 14 వ తేదీ అర్ధరాత్రి మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి కళ్ళల్లో కారం చల్లి బ్యాగు లాక్కొనటానికి ప్రయత్నించగా అతను ప్రతిఘటించడంతో వీరిద్దరూ పారిపోయినారని పోలీసుల విచారణలో నిందుతులు వెల్లడించారని తెలిపారు. ఎవరైనా మోటార్ సైకిల్ మీద బ్యాగులల్లో డబ్బులు తీసుకువెళ్తున్న వారిని గమనించి వారిని అడ్డగించి డబ్బులు లాక్కోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారని అన్నారు.ఈ కేసులోని మొదటి వ్యక్తి అయినా నవీన్ ఖమ్మంలో గత కొన్ని సంవత్సరాల నుంచి రోడ్లపై గొడవలు చేస్తూ సెటిల్మెంట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, అలాగే రెండు హత్యయత్నం తో పాటు సుమారుగా 10 కేసులలో నిందుతుడుగా వుండి జైలుకు పోయి బెయిల్ పై వచ్చినట్లు తెలిపారు. ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కూడా ఉందని పెర్కొన్నారు. మరో నిందుతుడు మంజుల విజయ్ కుమార్ పై 2021 సంవత్సరంలో ఖమ్మం అర్బన్ పోలీసులలో గంజాయి కేసు కూడా ఉందని తెలిపారు.వీరి నుండి ఒక స్కూటీని సెల్ ఫోన్ స్వాధీనపరచుకోవడం జరిగిందని తెలిపారు.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**మన ప్రజాప్రతినిధి// శ్రీశైలం:**లోకకల్యాణం కోసం దేవస్థానం (04.03.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది.ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి.బయలు వీరభద్రస్వామివారు శివభక్త గణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలు వీరభద్ర స్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు,ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు.ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు,దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.

ఈ పూజాదికాలలో పంచామృతాల తోనూ, బిల్వోదకం, కుంకుమోదకం,హరిద్రోదకం,భస్మోదకం,గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్

## కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరావు మాదిగ



**అశ్వారావుపేట మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 04 :** అశ్వరావుపేట మండలం నారంవారిగూడెం కు చెందిన దళిత కులానికి చెందిన కలపాల నాగరాజు అనే వ్యక్తిని ఒక కోడిపుంజు కేసులో పోలీసులు అనుమానాస్పదంగా వ్యవహరించి ఒక చిన్న బాలుడు దాదాపు 5 సంవత్సరాలు ఉన్న బాలుడు చెప్పిన మాటలు విని చిత్రహింసలకు గురి చేశారు. అతనిపై %వా×% రామ్మూర్తి, మరియు వారికి సహకరించిన పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించి అతనిని కోలుకో లేకుండా చేసినారు. ప్రస్తుతంఅతను సత్తుపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఏపూరి వెంకటేశ్వరరావు అక్కడకు వచ్చి కలపాల నాగరాజును పరామర్శించి పోలీసులు చేసిన చిత్రహింసలను అతని భార్య ద్వారా అడిగి తెలుసుకున్నారు. మూడు రోజుల క్రితం జరిగిన వియం బంజర పోలీస్ స్టేషన్లో జరిగిన లారీ డ్రైవర్ ఘటన,అశ్వారావుపేట లో జరిగిన ఎస్ఐ సూసైడ్ కేసు విషయాలు, గుర్తు చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వంలో హోం శాఖ మంత్రి లేకపోవడం, దురదృష్టకరమని అశ్వారావుపేట పోలీసులు నాగరాజు కుటుంబానికి చేదోడు వాదోడుగా లేనిపక్షంలో మరో నాలుగు రోజుల్లో ఎమ్మార్పీఎస్ తరపున భవిష్యత్ కార్య చరణను ప్రకటిస్తామని వారికి ఎమ్మార్పీ ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని పోలీసుల వైఖరి తీవ్రంగా ఖండిస్తూ హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న నాగరాజును చూసి హాస్పిటల్లో ఉన్న స్థితిగతులను పరిశీలించి కనీస వసతులు కూడా లేవని వారు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల ఇన్చార్జి గొల్లమందల ముత్తారావు మాదిగ,సత్తుపల్లి మండల అధ్యక్షుడు నల్లంటి అశోక్ మాదిగ, ఉపాధ్యక్షులు దువ్వూరు రమేష్ మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు గోళ్ళమూడి శ్రీనివాసరావు మాదిగ, తడికమల్ల దేవదాసు మాదిగ, పరిగడుపు లక్ష్మణ్ మాదిగ, సింగపోగు రాంబాబు మాదిగ, గోళ్ళమూడి మారేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలిచినా ఓడినా సిద్ధాంతమే లక్ష్యంగా జెండా మోసిన కాంగ్రెస్

## సైనికుల పరిస్థితి అయోమయం!భవిష్యత్తుకు ఏది భరోసా?



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 04:**వాళ్ళు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం అధికారం వస్తే అడ్డుపెట్టుకుని నాలుగు రాళ్ళు వెనకేసుకోవాలని కానీ అధికార అండతో ప్రత్యర్ధి పార్టీలపై కక్ష సాధింపు చర్యలు తీసుకోవాలని కానీ కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండా మోయలేదు.తమ పార్టీకి ప్రజల్లో మంచి పేరు రావాలని దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకొన్న ప్రతినిర్ణయాన్ని శిరసా వహిస్తూ ప్రజాసమస్యలే తమ పార్టీ జెండా ఎజెండాగా ఎప్పటికప్పుడు పార్టీలో ఉన్నవారిని సమాయత్తం చేసుకుంటూ అప్పటి బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్ని ఆటంకాలను సృష్టించినా,ఎంతమందిని అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టినా, పార్టీ మారాలని ఎన్ని ఒత్తిడులు చేసినా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ ఆదేశాలను, కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో రేయనక పగలనక పార్టీ పిలుపు ఇచ్చిందే తరువాయి తమ కుటుంబ బాధ్యతలను సైతం పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ మీద గుండెల్లో ఉన్న అభిమానంతో అధికారంలోకి వస్తుందో రాదో తెలియని పరిస్థితుల్లో తెగించి ప్రజాసమస్యలను పరిష్కరించాలని ఎప్పటి కప్పుడు ఆనాటి ప్రభుత్వం పై పోరాటం చేసి నిలబడి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని ఆదరించి అధికారం కట్టబెట్టిన తర్వాత అసలు కష్టపడిన కార్యకర్తలు కనుమరుగయ్యారు,ఏం పార్టీ అధికారంలో ఉంటే పార్టీ భజనచేసే నాయకులు కార్యకర్తలు బెల్లం చుట్టూ ఈగలు చేరిన మాదిరిగా చేరిపోయారు.కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు పార్టీ సిద్ధాంతాలు నచ్చి వచ్చిన నాయకులు కార్యకర్తలు ఒక ఎత్తు, అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ యేనని గ్రహించి అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం పనిచేసిన నాయకులు కార్యకర్తలు ఒక ఎత్తు.కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చిన నాయకుల పద్దతి నచ్చక కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరచి పోలేక మధనపడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలారా మన కాంగ్రెస్ పార్టీ లో దొంగలు పడి మన ఇంట్లో నుండి మనల్ని బయటకు నెడుతుంటే ఎవరికి చెప్పుకోవాలి మన బాధ అందుకే పార్టీకి రాజీనామా చేయబోతున్నామంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు కరుడుకట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు సన్నిహితులవద్ద తమ గోడు వెళ్ళగక్కుతున్నారు.అధికారంలోకి వచ్చిన ఏ రాజకీయ పార్టీ ఐనా పార్టీ పదవులు కానీ ప్రభుత్వ పదవులు కానీ కాంగ్రెస్ పార్టీ ని కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ మీద అభిమానంతో జెండా మోసిన వారికి ప్రధమంగా ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి ద్వితీయ ప్రాధాన్యత ఇస్తూ అందరినీ సమం చేసుకుంటూ ముందుకు పోవడం జరుగుతుంది.కానీ పైరవీకారులకు,ఆయారాం గయారాం లకు కీలక పదవులు బాధ్యతలు అప్పగిస్తే భవిష్యత్తులో పార్టీకి అండగా ఉంటారనే నమ్మకం ఏముంటుంది అని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అంతర్గతంగా చర్చ జరుగుతోంది.పార్టీ అధిష్టానం ఈ విషయాలన్ని నిశితంగా పరిశీలించి సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని వర్గాలకూ సమన్యాయం చేయాలని లేదంటే పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని పలువురు పాత కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈసారి ఇంటర్ హాల్టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు.ప్రశ్నపత్రంపై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళ్తుందో సులువుగా తెలుస్తుంది. ఒకవేళ అది బయటకు వచ్చినా వెంటనే ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు.

# టీచర్ ఎమ్మెల్సీలుగా శ్రీపాల్ రెడ్డి, మల్క కొమురయ్యల గెలుపు

/**హైదరాబాద్,మార్చి4:** తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా.. రెండు చోట్ల ఫలితం తేలిపోయింది. నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ల ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ నేత శ్రీపాల్ రెడ్డి గెలవగా.. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ బలపర్చిన మల్క కొమరయ్య విజయం సాధించారు. ఇక కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఎన్నికకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. తుది ఫలితం రావడానికి అర్ధరాత్రి అయ్యే అవకాశం ఉంది. పట్టభద్రులు ఎవరికి పట్టం కట్టారనేది ఉత్కంఠ రేపుతోంది. బ్యాలెట్ పేపర్లు కట్టే సమయంలో కౌంటింగ్ ఏజెంట్లు చూడగా మొదటి ప్రాధాన్యత ఓట్లు బీజేపీ అభ్యర్థికి ఎక్కువ పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్లు అంజిరెడ్డికి ఎక్కువ పడ్డాయని, ఆ తర్వాత స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉంటారని, మూడో స్థానంలో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఉండే అవకాశం ఉంటుందనే చర్చ జరుగుతోంది. తొలి ప్రాధాన్యత ఓటులో ఏ అభ్యర్థి కోటా ఓట్లు సాధించే అవకాశం లేదని, ఈక్రమంలో రెండో ప్రాధాన్యత ఓటు కీలకం కానుందనే చర్చ జరుగుతోంది.కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. పోలింగ్ పూర్తైన తర్వాత బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గెలుస్తారని చాలామంది అంచనా వేశారు. a

# 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

**హైదరాబాద్,మార్చి4:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 6వ తేదీన జరుగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రెండో దశ సమగ్ర కులగణనకు మంత్రిమండలి ఆమోదించనున్నట్టుగా సమాచారం. బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమి షన్ సిఫార్సుల్లో మూడింటిని ఇప్పటికే ఆమోదించిన కేబినెట్ ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చర్చించనుంది. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం బిల్లుపై చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది.బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరపాలి, బడ్జెట్ సమావేశాల్లో ఏయే బిల్లులు ప్రవేశపెట్టాలా అన్న విషయంపై ఈ కేబినెట్లో స్పష్టత రానుంది. వీటితో పాటు ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రధానితో సమావేశం, ఎపితో ఉన్న నీటి వివాదంపై అనుసరించాల్సిన వ్యూహం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అదే విధంగా ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు లబ్ధి చేకూరేలా మరిన్ని కొత్త పథకాలు తీసుకు రానున్నట్టు గా తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆయా పథకాలపై కూడా ఈ భేటీలో చర్చించనున్నట్టుగా సమాచారం.

# సెమీస్‌లో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన టీమిండియాకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ శుభ్మన్ గిల్ మరోసారి నిరాశ పరిచాడు. గిల్8 పరుగుల మాత్రమే చేసి ఔటయ్యాడు. కెప్టెన్ రోహిత్ శర్మ 3 ఫోర్లు, ఒక సిక్స్‌తో 28 పరుగులు చేశాడు. దీంతో భారత్ 43 పరుగులకే ఓపెనర్ల వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్‌లు తమపై వేసుకున్నారు. ఇద్దరు ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్కోరును ముందుకు తీసుకెళ్లారు. భారీ షాట్ల జోలికి వెళ్లకుండా సింగిల్స్‌తో స్కోరును నడిపించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ 45 పరుగులు చేసి ఔటయ్యాడు.

# జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు పెట్టించడం కొమ్మూరి కి తగదు

### సిపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శ




**మనప్రజాప్రతినిధి//చేర్యాల:** జర్నలిస్ట్ లను తన అనుచరులతో, పార్టీ కార్యకర్తలతో అక్రమ కేసులు పెట్టించి పోలీస్ అధికారులతో బెదిరించడం జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి తగదని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.స్థానిక చేర్యాల సీపీఎం పార్టీ కార్యాలయం లో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులను అధికారం ఉందనే అహంతో చేర్యాలసీఐ ని, పోలీస్ యంత్రాగాన్ని ఉపయోగించుకొని అక్రమ కేసులను పెట్టి జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. చేర్యాల పోలీసు యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు తొత్తు పలుకడం సమాజసం కాదని పేర్కొన్నారు. ఇకనైనా. పోలీస్ అధికారులు పద్దతి మార్చుకొని బుద్ధిగా ఉండాలని హితవు పలికారు.. జర్నలిస్ట్ లను ఇబ్బందులకు గురిచేస్తే సీపీఎం పార్టీ గా మద్దతు తెలియజేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో,చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్, ప్రశాంత్, రజింత్,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాసనం ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయడానికి ఇప్పటి వరకు తమకు ఎలాంటి నోటీసులు రాలేదని, సాం కేతికంగా ఇది గమనించాల్సిన విషయమని రాష్ట్ర ప్రభు త్వం, అసెంబ్లీ కార్యదర్శి తరపు న్యాయవాదులు ధర్మా సనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈనెల 22లోపు నోటీసులకు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

# స్పీకర్‌కు హరీశ్‌రావు లేఖ

**హైదరాబాద్,మార్చి4:**రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు. నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు ఇప్పటి వరకు ఎం దుకు సమాధానాలు ఇవ్వలేదని స్పీకర్‌ను హరీశ్‌రావు ప్రశ్ని ంచారు. నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు అసెంబ్లీ బిజినెస్ రూల్స్ 52(10) ప్రకారం.. రాతపూర్వ సమాధానాలు టేబుల్‌పై ఉంచా లని గుర్తు చేశారు. గత అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు ఇప్పటి వరకు సమాధానం రాలేదని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్ర నియోజకవర్గ ప్రయోజనాల కోసం సభలో ప్రశ్నలు అడగడం, సకాల ంలో సమాధానాలు పొందడం సభ్యుల హక్కు అని ఆయన స్పష్ట ం చేశారు.

## ఎస్‌ఎల్‌బిసి చర్యల్లో కీలక ముందడుగు

**నాగర్ కర్నూల్,మార్చి4:** నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం వద్ద సహాయక చర్యల్లో కీలక ముందడుగు పడింది. ఇటీవల 14వ కిలోమీటరు వద్ద సొరంగం పైకప్పు ఒక్కసారిగా కూలిన ఘటనలో 8 మంది సిబ్బంది అందులో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ప్రమా దం జరిగిన 11 రోజులకు టన్నెల్‌లోని కన్వేయర్ బెల్ట్‌ను సాం కేతిక సిబ్బంది పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్ట్ పనిచే స్తుం డటంతో బురద, మట్టి తొలగింపు పనులు వేగవంతం కాను న్నాయి.200 అడుగులు పేరుకుపోయిన మట్టి, బురద, రాళ్లు, సెగ్మెంట్, టీబీఎం శిథిలాలు ఉండటంతో ఇప్పటి వరకు ఆ 8మ ంది జాడ గుర్తించలేకపోయారు. 6 వేల క్యూబిక్ మీ టర్ల పూడికను తొలగించాల్సి ఉందని అధికారులు అంచనా వేశారు.

## మామునూర్ ఎయిర్‌పోర్ట్.. అధికారులను అడ్డుకున్న రైతులు

**వరంగల్,మార్చి4:** మామునూర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి కొద్ది రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇప్పటివరకూ ఎయిర్ పోర్ట్ అథారిటీస్ ఆఫ్ ఇండియా వద్ద ఉన్న భూమితో పాటు.. మరింత భూమిని సేకరించే పనిలో అధికారులు నిమగ్నమ య్యారు. అయితే.. అధికా రులు చేపట్టిన భూసేకరణని రైతులు అడ్డుకున్నా రు.నక్కలపల్లి, గుంటురుపల్లి, నల్లకుంట, గాడిపెల్లి గ్రామా లకు చెందిన భూనిర్వాసితులు నిరసనకు దిగారు. 'జై జవాన్.. జై కిసాన్' అంటూ 200 రైతులు ఆందోళన చేపట్టారు. సర్వేను ఆపేసి వెళ్లిపోవాలి అంటూ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహశీల్దార్ నాగేశ్వర్ రావుతో సహా రెవె న్యూ అధికారులను రైతులు అడ్డుకున్నారు. మార్కెట్ ధరకి తగినట్టు పరిహారం ఇస్తేనే భూములు ఇస్తామని.. తమ ఊరికి వచ్చే రోడ్డుకి ప్రత్యమ్నాయం చూపించాలని వాళు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద ఎత్తున అక్కడ మోహరించారు. ఇక్కడ ధర్నాకు అనుమతి లేదని.. ఆందోళన విరమించాలని రైతులకు సూచించారు. అయినా రైతులు ఆందోళన విరమించలేదు.

## ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా

(మొదటి పేజీ తరువాయి)

విఫలమయ్యాయని తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. దీంతో రోగులు దోపిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. అయితే పిటిషనర్ వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే పార్మసీలో స్వల్ప ధరకు లభ్యమవుతుంటే.. దానిని తమ పార్మసీలోనే కొనుగోలు చేయాలంటూ ప్రైవేట్ ఆసుపత్రులు రోగులపై ఒత్తిడి తీసుకు రాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార మందులు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందంటూ వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికి గురి కాకుండా రక్షించేందుకు తగిన మార్గ దర్శకాలను రూపొందించాలంటూ కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే గతంలో ఇదే అంశంపై పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.